Regd. No. H/NL 18

ఏడు ప్రతి 40 పైసలు

శుక్రవారం 18-10-74

"ఆల్‌విటాల్"

నరముల పటుత్వము, రక్తపుష్టి
శీఘ్రశక్తి కలిగించి నూతనతేజస్సు
నొసంగును.
220 మి. లీ. రూ 6-50 లు
450 మి. లీ. రూ 12-00 లు
అన్ని మందులషాపులలోను దొరకును
కోరినవారికి కేటలాగు ఉచితం.
ఏ. యస్. ఫార్మా
రాయాజీవీధి, నెల్లూరు


# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 46 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 42

ఫోను : 74
12% వడ్డీ సంపాదించండి!
వడ్డీ ప్రతినెలా యివ్వబడును.
శ్రీ వెంకట తిరుమల
ఫైనాన్సు కార్పొరేషన్
(రిజిష్టర్డు నెం. 2158)
5/332 స్టోన్‌హౌస్‌పేట - నెల్లూరు-2
గమనిక
అసలుసొమ్ము ఒకనెల నోటీసుతో
వాపసు తీసుకొనవచ్చును.

## నెల్లూరు మునిసిపల్ రాజకీయాలు

# ఆనం వ్యతిరేక వర్గం ఆఖరువరకు నిలుస్తుందా?

ఏడేళ్లతర్వాత మునిసిపల్ ఎన్నికల కోలాహలం ఇప్పుడిప్పుడే ప్రారంభమవుతున్నది. డిసెంబరులో ఎన్నికలు పూర్తి అయి, జనవరి ఒకటోతేదికి కొత్తకౌన్సిల్ పట్టాభిషిక్తం కావలసివుంది.

నెల్లూరుకు సంబంధించి మునిసిపల్ రాజకీయాలలో ఆనంవారిది ప్రత్యేక పాతుకున్నవర్గం. ఇటీవలి సంవత్సరాల్లో వారి ప్రతిపక్షంగా, వితవకుండా పోటీచేస్తున్న వర్గం కమ్యూనిస్టుది. వ్యక్తులుగా తప్ప, వర్గంగా మూడవది ఇంతవరకులేదు. మూడవవర్గం ఒకటి ఆవిర్భవించడం ఈసారి ఎన్నికల విశేషం.

ఈ మూడో వర్గానికి జైఆంధ్రఉద్యమ రోజుల్లోనే బీజం పడింది. మునిసిపల్ ఎన్నికల దృష్టితోనే ఓవుకాలో ఆ ఉద్యమానికి వ్యక్తుల సమీకరణ జరిగిందన్నా

— కొరవ 6 వ పేజీలో

కొడుకు కోడలుతో ప్రధాని



ప్రధాని ఇందిరాగాంధీ రెండవ కుమారుడు సంజయ్‌గాంధీ, ప్రధాని, వధువు మేనక (పెండ్లి విశేషం మరువారం)

అదృష్టవంతులకు అందాల రాచబాట



## శ్రీ కృష్ణా ఫైనాన్స్ కార్పొరేషన్

రిజిష్టర్డు నెం. 3371 ఫోను: 582 పిపి

16/99 అత్తితోటఅగ్రహారం, ట్రంకురోడ్డు — నెల్లూరు-1

## బెనిఫిట్ కం సేవింగ్సు స్కీము

తే 25-10-74 ది శుక్రవారం సా. 5-30 గంటలకు
నెల్లూరు టౌన్‌హాలులో ప్రథమ డ్రా జరుపబడును.

డ్రా న్యాయ నిర్ణేతలు

శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డి - నెల్లూరు.
శ్రీ ప్రత్తి సుబ్బయ్యశెట్టి, బి. ఏ.
(Retaried P. A to Collector) Nellore.
శ్రీ బత్తిన రమణారెడ్డి, బి. ఏ. బి. యల్. అడ్వొకేట్ - కోవూరు.
డా॥ యం. అంజిరెడ్డి, ఎం. బి., బి. యస్. - కోవూరు.
శ్రీ కాకాని సుబ్బరామయ్య, బి. ఏ., బి. యల్. - నెల్లూరు.
శ్రీ కనుమూరు శంకరరెడ్డి, బి. ఏ., బి. యల్. నెల్లూరు.
శ్రీ ములుమూడి రామచంద్రారెడ్డి, బి.ఎస్‌సి., ఎం.ఏ.ఎల్.ఎల్.బి., కోవూరు

భాగస్థులు

1) కాటంరెడ్డి చంద్రశేఖరరెడ్డి, వడుగుపాడు. ఫోను : 48
2) దవనం వెంకటేశ్వర్లు, - కోవూరు.
3) రామిరెడ్డి పాండురంగారెడ్డి - వడుగుపాడు.
4) నల్లు వెంకటసుబ్బయ్య, బి. ఎస్‌సి., పొల్లు కొఠారు, కొత్తపట్నం
5) మెంటా నరశింహారావు. కోవూరు. ఫోను : 25.
6) పేణుంబాక రామచంద్రారెడ్డి - కోవూరు.
7) శీలంశెట్టి శ్రీరాములు - నెల్లూరు-2.
8) వరిదిరెడ్డి రామచంద్రారెడ్డి - సర్వేపల్లి, నెల్లూరు తాలూకా.
9) కారెంపూడి శ్రీనివాసులురెడ్డి - లక్ష్మీపురం-నెల్లూరు-2. ఫోను : 58
10) కొండా రామసుబ్బారెడ్డి, మేనేజింగ్ పార్టనర్, ఫోను : 582, నెల్లూరు-2

# ముమ్ముందు చరిత్ర ఎవరిని ఖండిస్తుందో?

ఒకేరోజున రెండువార్తలందినవి.

ఒకటి: ఇందిరాగాంధీ, జయప్రకాశ్ గారలమధ్య సమాధానం కావలెననేకోర్కె. రెండవది: బీహార్‌లో 'ప్రజల శాసన సభ'ను స్థాపించడానికి ఉద్యమిస్తున్నట్లు వెల్లడిచేసిన జయప్రకాశ్ ప్రకటన.

రెండవదానిని మొదట పరిశీలించాం. అందులోని అంశములేవనగా:- 1) 318 నియోజకవర్గాలనుండి ఉద్యమ కార్యకర్తల పిలుపునందుకొని ప్రజలు నూతనంగా ఎన్నుకున్న ప్రతినిధుల శాసనసభ నిర్మాణమవుతుంది. 2) పంచాయతీరాజ్యస్థాయిలో 'ప్రజా రాజ్యం' నూతనంగా నిర్మాణమవుతుంది.

శాసనసభ ఎన్నుకున్న మంత్రివర్గం పరిపాలిస్తుంది. స్థానిక పాలన పంచాయతీ స్థాయిలో కొత్తఅధికారు చేస్తారు.

ఇది ఎలాసాధ్యం?-అనేది ఆచరణలో గాని తెలియదు. ఇప్పటి ప్రభుత్వాన్ని మెచ్చుకోవలసినవారు జయప్రకాశ్ చర్యను ఆక్షేపిస్తున్నారు ఇప్పటి ప్రభుత్వంలో మార్పుకోరేవారంతా ఆచర్యను ఆమోదిస్తారు.

ఇంతలోగా పరిస్థితి వికటిస్తే ఏమవుతుందో చెప్పలేము.

ఈ సందర్భంలో మొదటికోర్కె వర్ణించవలసినది. అది చంద్రశేఖర్ ద్వారా వెల్వడినది. ఈయన మాన్యుడు; కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ సభ్యుడు. జయప్రకాశ్ ఉద్యమం ఎదిరించవలసిందికాదని ఆయన అభిప్రాయం. జయప్రకాశ్ ఉద్యమానికి ఓటమిలేదని ఆయన భావం. అందువలన ఇందిరాగాంధీ-జయప్రకాశ్

**చుండి జగన్నాథం**

గారల సంప్రదింపులు అవసరమని ఆయన తెలియజేసినాడు. తమ ఉద్యమఫలితంగా రాగల కొన్ని ప్రమాదాలనుగూర్చి జయప్రకాశ్‌జీని గూర్చికూడా ఆయన ఉద్దేశించి, పలికి, హెచ్చరించినాడు.

సోషలిజాన్ని, విప్లవాన్ని ఒకరుకోరితే అభ్యుదయం-మరొకరుకోరితే ప్రతీఘాతం అవుతుందా? విప్లవం కోరడం అభ్యుదయమని, విప్లవాన్ని వద్దనడం ప్రతీఘాతమని లోగడ ప్రచారం జరిగింది. ఇప్పుడు ఒకే అంశాన్ని ఇరువురు కోరితే అందులో ఒకరు ఘనులు, మరొకరు దుర్మార్గులు అవుతున్నారు. ప్రచారానికి హద్దూ, పద్దూ లేదేమో?

ఇంకొక్క విషయం. ఇప్పటికంటె మరింతగా దుష్టశక్తులు ఆర్థికంగా-సామాజికంగా-రాజకీయంగా జయప్రకాశ్ ఉద్యమం వల్ల బలపడుతవనికూడా చెప్పి, విరోధులంటున్నారు. అనగా, ఇప్పుడున్నది దుష్టశక్తుల కూటమిమేగదా! దానిని బలపరుస్తూ, దానితోపోరాడేవారి శ్రీమాశక్తి ఎంతటిదో అందరం ఎరుగుదుము. వీరు జయప్రకాశ్‌తో కలియవలసినవారు. అది చేయలేక, చేసినవారిని ఖండిస్తున్నారు

ముమ్ముందు చరిత్ర ఎవర్ని ఖండిస్తుందో చూడాం.

. . .

ఇవిలా వుండగా, కేంద్రప్రభుత్వంలో వచ్చిన మార్పులపై దేశం దృష్టి కాస్త మరలింది.

ఆ మార్పులలో కొన్ని మంచివి. కొన్ని ఏమిటివో తెలియదు.

కాంగ్రెస్‌పార్టీ అధ్యక్ష పదవిలో వచ్చిన మార్పుకు సంతోషించవచ్చును కాని ఆయనను జయప్రకాశ్ ఉద్యమాన్ని తీవ్రంగా నిరసించడానికే ఉపయోగిస్తారో, పార్టీ నిర్మాణం పకడ్‌బందీగా చేయడానికి ఉపయోగిస్తారో తెలియదు.

—కొరవ 11 పేజీలో

# ఉన్నలొరాయు—

## ఛీఛీ ఇవి శాసనసభలా? వీళ్లు మన ప్రతినిధులా?

కేరళ శాసనసభ వ్యవహారం చూడారా? ఛీఛీ, ఇవేమి శాసనసభలు, వీళ్లేమి ప్రజాప్రతినిధులు అనిరోతపుట్టడం లేదా?

ఆర్థిక మంత్రి తొలగించమన్నారు; వలుగురు ప్రతిపక్ష ఎం. ఎల్. ఎ. లను హింసించారంటూ ఆ పోలీస్ అధికార్లమీద చర్యతీసుకోమన్నారు; దేనికంటే శాసనసభ కార్యకలాపాలను ముందుకు సాగనివ్వం పొమ్మన్నారు, కేరళ శాసనసభలోని ప్రతిపక్షీయులు; అంతే మార్క్సిస్టుల వెర్రి రాలు, కేకలు పెట్టారు, అల్లరిచేశారు, ఈలలు వేశారు, అసెంబ్లీకాక చెప్పులు విసిరారు ఈప్రయోగాన్ని అధికారవర్గంవారు కూడా అనుసరించినట్లుంది. చెప్పుదెబ్బలకు గురియైనవారిలో మార్క్సిస్టు ప్రతిపక్ష నాయకుడు, మాజీముఖ్యమంత్రి శ్రీ నంబూదిరిపాద్, ఒక మహిళా పత్రికా విలేఖరి, శాసనసభ సిబ్బందిలో ఒకరు వున్నారు. ఇంత గందరగోళంలోకూడా శాసనసభ బిల్లుల గిల్లుల ఆమోదించి, చేయాల్సిన పని పూర్తిచేసి, సజావుగా వాయిదా పడింది.

ఎంత అసహ్యమో, అవమానకరమో, అనాగరికమో చూడండి! వీరి కొడుకులు మాత్రం ఇంత దిగజారి వ్యవహరిస్తారా? వారిలోనైనా మాన మర్యాదలుంటాయి; వీరిలో అవికూడా లోపించాయి. వీళ్ళ శాసనకర్తలు, మనం తేరిపార చూడవలసిన వాళ్లేమా అంటే, తలవంపుకోక తప్ప దేమోననిపిస్తుంది.

**యథార్థవాది**

మార్క్సిస్టులంటే కొట్లాటకోరకనే తెలిసిందే. కాని ఇటీవల ప్రభుత్వ వ్యతిరేకులందరూ ఇదే ధోరణిననుసరిస్తున్నారు. అల్లరితో, అగడాలతో ప్రతిష్టంభన కల్గించడానికి ప్రయత్నిస్తున్నారు. అల్పసంఖ్యాకులైన తాము, అధికసంఖ్యాకులను అదరగొట్టి మాట నెగ్గించుకోవాలని పట్టుదల చూపుతున్నారు. ప్రజాస్వామ్యం కోసం తామీపని చేస్తున్నట్లు చెప్పుకుంటారు. కాని అధికారపక్షంమీదవున్న అక్కసుతో వీరు ప్రజాస్వామ్యాన్ని గొంతుపిసికి చంపే


—కొరవ 11వ పేజీలో


# United Agencies

PYRAMID Brand
Portland CEMENT

16/342/28 TRUNK ROAD, NELLORE-3.
(Besides Simla Hotel) Phone No. : 858.

Rama Rao St., Gandhi Nagar,
VIJAYAWADA-3. Phone: 74327




E C I E Aluminium Stair Case

Kutty's Flush Doors






E. C. I. F. Aluminium Products




Coolite Veretian Blinds



Fixopan
P V C Panelling





FEATHERLITE FURNITURE

TIGER
MORTICE
LOCKS

## వీరేశలింగమూ - నెల్లూరు

డాక్టర్ అక్కిరాజు రమాపతిరావు

# వీరేశలింగాన్ని ఘనంగా దూషించింది, మెండుగా భూషించిందికూడా నెల్లూరే!

నిన్న మొన్నటిదాకా కందుకూరు నెల్లూరుజిల్లా. ఇప్పుడు ప్రకాశంజిల్లా. వీరేశలింగాన్ని ఫలానిజిల్లావాడని సీమితం చేయడం సబబుకాదు. కాని ఆయా ప్రాంతాలతో ఆయనకుగల సన్నిహిత సంబంధం ఎటువంటిదో తెలుసుకోవడం కుతూహలం కలిగించకపోదు.

మద్రాసు మెయిల్లో ప్రయాణం చేస్తున్నప్పుడల్లా, సింగరాయకొండలో కొన్ని నిముషాలు-నాడు సెకనులకాలం- రైలు ఆగినప్పుడు, అక్కడికి చాలా దగ్గరలోవున్న కందుకూరు, అక్కడ నివాసంచేసిన తరతరాల నాటి తాతతండ్రులు తనకు జ్ఞాపకం వస్తారని పంతులుగారు మిత్రులతో అంటూవుండేవారట. తనవంశం, తన వంశీకులు అంటే మనసులో ఒక ఆర్ద్రభావం కలగటం తప్పరాదు; వింతాకాదు. అందులో ఆ వంశీకులు గొప్పవాళ్ళయితే, పేరుప్రతిష్ఠలు సంపాదించినవాళ్ళయితే, వాళ్ళను జ్ఞాపకం చేసుకోవడంలో ఒక సంతృప్తికరమైన అనుభూతికూడా మిళితమై వుంటుంది.

సింగరాయకొండలో, కందుకూరును, తమ పూర్వులను వీరేశలింగంపంతులు రైలాగి రైలుకదిలేలోగా జ్ఞాపకం చేసుకోవడంకూడా అటువంటి అనుభూతివల్లనేమో. వీరేశలింగంగారి పూర్వులు గొప్పగొప్ప అధికారాలు నిర్వహించారు; కావ్యాలు కృతిపొందారు. మొదటిదానికన్నా రెండోది వీరేశలింగానికి సంతోషదాయకం అయివుంటుంది. కవుల చరిత్రలో వాళ్ళను



గూర్చి చెప్పదగినంత, చెప్పవలసినంత పంతులుగారు చెప్పేవున్నారు.

'కావలి'వారు ఏలూరు ప్రాంతంలో స్థిరపడినట్లూ (కావలి బొర్రయ్య, ఇంకా సోదరులు), 'ఒరుగంటి'వారు నెల్లూరువాసులైనట్లూ; కందుకూరువారు, వీరేశలింగంగారికి కొన్నితరాలకు పూర్వమే, గోదావరి మండలానికి తరలివచ్చి ఉంటారు. మహమ్మదీయుల ప్రాభవం బాగా చెల్లుబడి అవుతూ ఉండగా, వాళ్ళ దేశపాండ్యాలు జాగీర్దారులుగా ఉన్నట్లూ, వాళ్ళ ప్రభ క్షీణించగానే వీళ్ళూ చిక్కిపోయి, నిలవ దొక్కుకోవటానికిగాను ఏలూరు ప్రాంతానికి చేరినట్లూ, తమ పూర్వీకులనుగూర్చి చెపుతూ వీరేశలింగంగారే వర్ణించారు.

వీరేశలింగంగారి ఇంటిపేరునుబట్టి నెల్లూరు మండలానికి ఆయనకూ ఉన్న సన్నిహిత సంబంధం వెల్లడి అవుతూనే ఉన్నది.

వీరేశలింగంగారికి 'తిక్కన' అంటే చాలా గొప్ప అభిమానం. ఆయనకు 'గద్యతిక్కన' అని బిరుదుకూడా ఉంది. పూర్వకవులలో-అంటే పద్యకావ్యాలు వ్రాసిన కవులలో-తిక్కనగారికి ఎటువంటి విశిష్టమైన స్థానమున్నదో, ఆధునికులలో గద్యకావ్య నిర్మాతలలో వీరేశలింగంగారికి అటువంటి స్థానమున్నదన్నమాట. తిక్కన్నగారి పద్యరచనాబాహుళ్యంతో వీరేశలింగంగారి వచన రచనాబాహుళ్యం పోల్చవచ్చు. అందువల్ల వీరేశలింగంగారిని 'గద్యతిక్కన' అనటం చాలా సార్థకం. వీరేశలింగం రచనలలో నూటికి తొంభైపాళ్ళనుమించి వచనరచనమే చేశాడు. ఆయన పూనుకొన్నదాకా సరళమైన వచనరచన లేదు, తెలుగులో. అందుకే ఆ వచనకావ్యాలకా ప్రసిద్ధి వచ్చింది.

తిక్కన 'నిర్వచనోత్తర రామాయణం' రచించాడు. గద్యతిక్కన 'శుద్ధాంధ్రోత్తర రామాయణం' రచించాడు. తెలుగు పలుకుబడికి జీవంపోశాడు తిక్కన. తెలుగు వచన రచనకు ఒరవడిదిద్దాడు గద్య తిక్కన.

చిన్నప్పటినుంచీ వీరేశలింగానికి తిక్కన అంటే చాలా అభిమానమే.

'భారతములో నాకత్యంత ప్రియములగు భాగములు విరాటపర్వములోని యుత్తరగోగ్రహణమును, భీష్మ, ద్రోణ, కర్ణ, శల్య పర్వములును' అని వీరేశలింగం స్వీయచరిత్రలో చెప్పాడు. ఇవన్నీ తిక్కనగారి భాగాలే. భారతం పద్దెనిమిది పర్వాలలో యీ భాగాలు మాత్రమే వీరేశలింగానికి ప్రియం కావడానికి ఒక నిగూఢమైన రహస్యమున్నది. ఈ భాగాలన్నిటిలోనూ ఘోరయుద్ధాలు జరుగుతవి. భీష్మ ద్రోణాది పర్వాలకు యుద్ధపంచకమని పేరు. శత్రు సంహారంపట్ల, అధర్మ నాశంపట్ల బాలవీరేశలింగానికి అంత ఔత్సుక్యం ఉండేదన్నమాట.

పెద్దవాడైన తరవాత ఆయన ఎన్ని యుద్ధాలు చేశాడు? అప్పటి రోజుల్లో ఆ ఘోరయుద్ధాలలో గెలిచి- పోరాడాటంకే ఆయనది విజయ విక్రమమే. బాల్యే తనకు తెలియకుండానే మహాయుద్ధాలపట్ల మనసు మగ్నమైంది. తరవాత జీవితంలో అనేక యుద్ధరంగాలలో ఎదురుపక్షానికి అంటే అధర్మానికి పరాజయమూ, తన పక్షానికి అంటే ధర్మానికి విజయమూ, వీరేశలింగం సాధించాడు.

వీరేశలింగాన్ని ఘనంగా దూషించింది, మెండుగా భూషించిందికూడా నెల్లూరు మహాశయులే నేమోననిపిస్తుంది. పురాతన కాలంనుంచీ సాహిత్యం, నాగరకత, విద్యలు, కళలు, వికసిల్లిన ప్రాంతం కాబట్టి, ఆధునిక కాలంలోకూడా సమానులలో మిన్నలైన కవులు, కళాకారులు, లలితకళాభిజ్ఞులు, వేత్తలు, నాయకులు, ఈ ప్రాంతంలో రాణకెక్కారు. అసలు ముందుగాచెప్పవలసింది-సస్యశ్యామలమూ, సంపత్సమృద్ధమూ కదా యీ ప్రాంతం.

అందువల్లనే ఇక్కడ యోగాలూ, ప్రయోగాలూ, రాగాలూ, రోగాలు-అంటే సాహిత్యరోగాలు. (దువ్వూరి రామిరెడ్డిగారి మాటలు). పూండ్ల రామకృష్ణయ్యగారు సాహిత్యమంతా యోగశాస్త్రంలాంటిదన్న పట్టుదలగలవారు. అముద్రితగ్రంథ చింతామణి ప్రాచీనప్రౌఢ సాహిత్య పత్రిక. క్రిందటి శతాబ్దంలోగాని ఈ శతాబ్దంలోగాని అంత ప్రౌఢ సాహిత్య విమర్శ, ఏ పత్రికా ధ్యేయంగా చేసుకోలేదు.

అయితే ఇంత 'కన్సర్వేటివ్' పత్రికకూడా వీరేశలింగాన్ని చాలాపెద్ద క్షామించింది. కవుల చరిత్రను గొప్పగా పొగి

—తరువాత 8 వ పేజీలో

* వీరేశలింగంగారి సంఘ సంస్కరణ ప్రయత్నాలను తొలిదశలోనే ప్రతిఘటించినవారు వేదం వెంకటరాయశాస్త్రి
* పంతులుగారి మరణానంతరం నెల్లూరు సంస్మరణసభలో భాషాదేవికి విసంపెట్టినవాడుగా అధిక్షేపించారు శాస్త్రిగారు!
* కందుకూరివారి సంఘసంస్కరణ కృషికి చేదోడు వాదోడైన నెల్లూరీయులు-పళ్ళె చెంచలరావు, దంపూరి నరసయ్య
* స్వీయచరిత్రలోని 'సాంఘిక సంస్కారాభిమాన చక్రవర్తు' లుగా పేర్కొనబడిన నెల్లూరీయు లిద్దరు వీరే!
* యాభైఏళ్ళుకూడా నిండని వయస్సులో వీరేశలింగాన్నిగూర్చి గొప్పగా శ్లాఘిస్తూ జీవితచరిత్రలు ప్రకటించాయి నెల్లూరు పత్రికలు-అముద్రిత గ్రంథచింతామణి, శ్రీమద్వర్తమాన తరంగిణి
* ఆనాటి వి. ఆర్. కాలేజి ప్రిన్సిపాల్ రాయసం వెంకటశివుడు వీరేశలింగంపంతులుగారి ఆప్తమిత్రుడు!
* వెంకటగిరి రాజాగారి గ్రంథాలయంలోని ప్రతులను వీరేశలింగంగారు చూడాలంటే వీలుకాదన్నారట రాజాగారు!
* నెల్లూరు వైష్ణవబాలికకు బెంగుళూరులో పంతులుగారు పునర్వివాహం జరిపించారు.
* కాంగ్రెసు కురువృద్ధుడు ఒరుగంటి వెంకటసుబ్బయ్యగారు వీరేశలింగంగారి ప్రత్యక్ష శిష్యత్వం నెరపిన నెల్లూరీయుడు!
* మద్రాసు ప్రెసిడెన్సీకాలేజిలో కందుకూరివారి శిష్యులైన నెల్లూరీయు లెవరైనా వున్నారా?


శుభవార్త

గొప్ప అవకాశం! త్వరపడండి!

అన్నిరకాల
డి. సి. యం. వస్త్రాలపై
10% తగ్గింపు
25-10-74 వరకు పొడిగించబడినది.

టెరికాట్ సూటింగ్స్, షర్టింగ్స్
అందమైన చీరలు, టవల్సు, కాటన్ కోటింగ్స్
షర్టింగ్స్, ప్రింటెడ్ పాప్లిన్స్
ఎన్నోకలవు.

డి. సి. యం. షోరూం
ట్రంకురోడ్డు :: నెల్లూరు.
Phone 1204



శంకర్
ఖాదీభవన్
(కోమటివీధి ప్రక్కన)
జొన్నలగడ్డవారివీధి - నెల్లూరు
—: మావద్ద :—
పొందూరు
షర్టింగులు, ఎం. ఎల్. ఏ. పేటు ధోవతులు, కండువాలు, లుంగీలు అన్ని రకముల ఖద్దరు సిల్కులు విక్రయించబడును.
దయచేసి ఒకసారి విచ్చేయండి.

దశరా ఉత్సవముల శుభాకాంక్షలతో

నేడు మన కుటుంబ సంక్షేమ ఆహ్లాదమునకు వొకే వొక
చక్కని రాజమార్గము

ఒక రూపాయ టిక్కెట్టుతో సంపన్నులుకండి!!

"భాగ్యలక్ష్మి" ప్రథమ డ్రా తేది 27-10-74

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వలాటరీ

మొత్తం రు. 16,30,000 లలో
18,534 గ్యారంటీ ప్రైజులు
బ్రహ్మాండమైన దశరా బంపర్ బహుమతి
రు. 5,00,000 (5 లక్షలు)
స్పెషల్ బహుమతి రు. 50,000
మరియు ప్రతి సీరీసుకు రు. 10,000 మొదలు
ఆఖరు రు 50ల వరకు అనేక ఇతర బహుమతులుగలవు

టిక్కెటు రు. 1-00 హెచ్చుటిక్కెట్లు కొన్నవారలకు కన్షషను కలదు.
తపాలు ద్వారా టిక్కెట్లు పొందగోరువారలకు తపాల ఖర్చులు అదనము
కావలసిన టిక్కెట్లకు మణియార్డరు పంపుడు.

పూర్తివివరములకు:

N. V. ఆచారి "శ్రీ నివాస్ ట్రస్ట్"
ఆథరైజ్డు డిస్ట్రిబ్యూటరు — టౌనుహాలు దక్షిణగేటు ఎదుట
నెల్లూరు-1.

మా ద్వారా:- తమిళనాడు, కర్నాటక (మైసూరు), కేరళ తదితర
రాష్ట్ర ప్రభుత్వ లాటరీ టిక్కెట్లుకూడా లభించగలవు.
తమిళనాడు ప్రభుత్వ రు. 100 ల., రు. 10 ల రాఫిల్ సర్టిఫికేట్లుకూడాకలవు

పార్వతి ఫైనాన్సు
కార్పొరేషన్
నెల్లూరు 2
ఫోను : 1272
R. No. 4047/72

1—7—74 తేది
19 వ డ్రా ఫలితములు
1) 310 ఎస్. సుబ్బారావు-కావలి
2) 1208 పొన్నూరు ఆదిశేషయ్య-కోవూరు
3) 892 ఎస్. వి. రాధాకృష్ణమూర్తి. శ్రీనివాసపురం

తే 1-8-74 ది
20 వ డ్రా ఫలితములు
1) 1336 సోమిశెట్టి సుధామణి, సూళ్ళూరుపేట.
2) 1054 అయితా విజయశ్యామల, సూళ్ళూరుపేట.
3) 572 కనమర్లపూడి లక్ష్మమ్మ-నెల్లూరు.


తే 2-9 74 ది
21 వ డ్రా ఫలితములు
1) 317 పి. వి. శేషమ్మ-పామూరు
2) 971 డి. శ్రీనివాసులు-నెల్లూరు
3) 456 పి. సుబ్బమ్మ-నార్తురాజుపూరు

తే 1-10-74 ది
22 వ డ్రా ఫలితములు
1) 543 చల్లా అయ్యపశెట్టి-నెల్లూరు
2) 1422 ఎస్. వెంకటనారాయణ, అక్కచెరువుగ్రామం
3) 382 ఇ. పద్మ-నెల్లూరు

తదుపరి డ్రా 1-11-74 తేది జరుపబడును

సి. వి. సుబ్బరాయగుప్త
మేనేజింగు పార్టనరు.

నెల్లూరు, రాయలసీమ, ప్రకాశం జిల్లాలకు
సదవకాశము



## పవర్ కెపాసిటర్ల
లోటుతీరినది

రైసుమిల్లులకు, ఆయిల్ మిల్లులకు, ఫ్యాక్టరీలకు
పవర్ కెపాసిటర్లు
జి. ఇ. సి., కిల్ బర్న్, క్రాంప్టన్, ఒల్టాస్, ఉషా.
1 K. V. A. R. నుండి 25 K. V. A. R. వరకు
మావద్ద రెడీస్టాకులు వున్నవి

సరసమైన ధరలు మద్రాసుకు పోనక్కరలేదు
అడ్వాన్సుపై ఆర్డరు తీసుకొనబడును. కావలసినవారు త్వరపడండి

సుందరరాజులు & కో.,
గాంధినగర్ — నెల్లూరు.
Phone : 477



## నూటికి నూరుపాళ్లు గ్యారంటీ!

ఆధునిక యంత్ర పరికరాలతో, సాంకేతిక నిపుణులతో, శాస్త్రీయంగా మా ఫ్యాక్టరీలో రిట్రెడ్ చేయబడే టైర్లకు నూటికి నూరుపాళ్లు గ్యారంటీ వుంటుంది.

మీ పాత టైరు కొత్త టైరుగా
పనిచేయాలంటే మాకు పంపండి!

నమ్మికకు, నాణ్యతకు, మైలేజికి

## నెల్లూరు [illegible]గ్ కంపెని

ఫ్యాక్టరీ: పాలిటెక్నిక్ ఎదురుగా, నెల్లూరు : : షోరూం: పొగతోట, నెల్లూరు.

Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press 170 Thipparajuvari Street, Nellore A. P